# ఆరెవాండ్ల కథ

ఈ కథ బుర్రకథవలె వుంటుంది. కానీ బుర్ర కథలో ఉన్న హాస్యం ఇందులో ఉండదు. ఈ కథను పిచ్చుక గుంట్లవారు చెబుతారు.

**ఈ కథకు వాద్యాలు**

తంబుర - 1, గుమ్మెట - 2, తాళం మరియు వంతలు - 2

వీరు ఓబురెడ్డి కథ, గోను అంతన్న కథ, మైనావతి కథ, కాంభోజి రాజు కథ మొదలయిన కథలు చెబుతారు.

వీరి కథలను ఉత్సవాలప్పుడు ఏర్పాటు చేస్తారు. ఈ కథ చెప్పేవారు రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా ఉన్నారు.

కథాగానాలలో ముగ్గురు మాత్రం కళాకారులుంటారు. ఇటీవల ఐదుగురు మించి అక్కడక్కడ పాల్గొంటున్నారు. ఈ కళాకారులు రంగారెడ్డి జిల్లా లో ఉన్నారు.